మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


విద్యుద్దీపాలంకరణలో మిట్టపాలెం నారాయణస్వామి ఆలయం


శాస్త్రోక్తంగా పుట్టబంగారం తెస్తున్న ఉభయ దాతలు, చైర్మన్, అర్చకులు


అర్చకులకు రుత్వీకరణం ఇస్తున్న వ్యవస్థాపక చైర్మన్, కమిటి


పల్లకిసేవ, గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

సీఎస్‌పురం(పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రం మండలంలోని మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయంలో స్వామి 66వ సప్తాహ్నిక, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాద్‌శర్మ ఉదయం గణపతిపూజ, కలశస్థాపన, నవగ్రహ మండపారాధన, మహాసుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం భజంత్రీల మేళతాళాల నడుమ వేడుకగా పుట్టబంగారు ఊరేగింపుగా తీసుకువచ్చారు. రాత్రికి పల్లకిసేవ, రథంపై గ్రామోత్సవం సాగింది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు బ్రహ్మోత్సవాల అంకురార్పణలో పాల్గొన్నారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేక విద్యుద్దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. కొమ్మినేని వెంకట్రావు, తులశి సుధాకర్‌శ్రేష్ఠి, వెంకట లక్ష్మీసుప్రజ, ఉభయదాతలు గుత్తి వెంకటరాజ, బుజ్జమ్మ, భక్తులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిక


టీడీపీ వారిని వైఎస్సార్ సీపీలో చేర్చుకుంటున్న రామిరెడ్డి, చాంద్‌బాషా

పామూరు: స్థానిక కరెంట్ ఆఫీస్ కాలనీ, వడ్డెపాలెం, ఎస్టీకాలనీతోపాటు మండలంలోని లక్ష్మీనరసాపురంకు చెందిన మొత్తం 18 కుటుంబాలవారు శనివారం టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషాలు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలుచేసి పేదల దరిచేర్చిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. పార్టీలో చేరిన గంజిగుంట్ల నారాయణరెడ్డి, పలువురు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, పోలు సుధాకర్‌రెడ్డి, గాజులపల్లి బాలు, షేక్.మీరామొహిద్దీన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం చేయండి


కనిగిరి ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ గఫార్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సృజన


సీఎస్‌పురంలో ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్, వైద్యసిబ్బంది


సింగరాయకొండలో ర్యాలీ


కొండపిలో పల్స్ పోలియో ర్యాలీ

కనిగిరి రూరల్: పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు అందరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శనివారం పల్స్ పోలియో విజయవంతంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పోలియో రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా మనమంతా పనిచేయాలన్నారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఎం డాక్టర్ సృజన మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి మూడు రోజుల పాటు జరిగే పల్స్ పోలియోలో ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్‌డాక్టర్ సయ్యద్ అబ్దుల్ కలాం, వైద్యులు ప్రియావర్షనంద, ఫణి, వివిధ సంస్థల ప్రతినిధులు కిరణ్‌కుమార్, నవకుమార్, మంద్రు ప్రవీణ్‌కుమార్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): పల్స్‌పోలియోను విజయవంతం చేయాలని స్థానిక పీహెచ్ నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ హోమద్యుతి, డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో ర్యాలీ సాగింది. మండలంలో ఐదేళ్ల లోపు పిల్లలు 3926 మంది ఉన్నారన్నారు. సీహెచ్‌ఓ వెంగయ్య, హెచ్‌ఎస్ పద్మావతి, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

నేడు పల్స్ పోలియో విజయవంతం చేయండి

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలో ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులతో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఆర్టీసీ బస్టాండు మీదుగా కందుకూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ జె.శ్రీధర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కొండపి (మర్రిపూడి): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ వరకు ఎంపీడీఓ నాగమణి ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పెట్లూరు వైద్యాధికారి డాక్టర్ పి. అనూష, డాక్టర్ ఐ. ప్రియాంక, ఎంఈఓ–2 పి. రామారావు, హెచ్‌ఎం సీహెచ్ సుబ్బారావు, ఎంపీహెచ్‌ఈఓ పి. రవిబాబు పాల్గొన్నారు.

మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

టంగుటూరు: ఒంగోలు అంబేడ్కర్ భవన్‌లో జరిగే అంబేడ్కర్ ఆత్మీయ సమ్మేళనం మహా సభ పోస్టర్‌ను టంగుటూరులో రాష్ట్ర దళిత రైట్సు అధ్యక్షుడు తుల్లిబిల్లి ఆశోక్‌బాబు శనివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టరీ ప్రసాద్ పాల్గొంటారన్నారు. కావున దళిత ప్రజా సంఘ నాయకులు, అంబేడ్కర్ వాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు వెంగళరావు, సత్యం, క్రాంతి, రాజు తిరుమలరావు, కార్తీక్, కోటేష్ పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ. 230

కొండపి (మర్రిపూడి): కొండపి మండల కేంద్రంలోని పొగాకు బోర్డులో శనివారం జరిగిన వేలం కేంద్రంలో పొగాకు అత్యధిక ధర 230 రూపాయలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి. సునీల్‌కుమార్ తెలిపారు. మూడో రోజు జరిగిన వేలంలో మర్రిపూడి మండలం జువ్విగుంట గ్రామానికి చెందిన రైతులకు సంబంధించి 79 బేళ్లు వేలంకు రాగా వాటిలో 4 బేళ్లను తిరస్కరించగా 75 బేళ్లు అమ్మకం జరిగాయి. ఈ వేలంలో 14 కంపెనీలు పాల్గొనగా 10,130 కేజీలు అమ్ముడుపోగా 23.29 లక్షల రూపాయల వ్యాపారం జరిగినట్లు సునీల్‌కుమార్ వివరించారు.

వ్యూహం సినిమా ప్రదర్శన

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ అభిమానులకు, కార్యకర్తలకు శనివారం ఉచితంగా వ్యూహం చిత్రం ప్రదర్శన చూపించారు. స్థానిక సుదర్శన్ థియేటర్‌లో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన అభిమానులు వీక్షించారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, రామన తిరుపతిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు సినిమాను వీక్షించారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు


వార్డుల్లో పర్యటిస్తున్న చైర్మన్ గఫార్, కమిషనర్, కౌన్సిలర్

కనిగిరి రూరల్: పట్టణంలోని నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 20 వార్డులో శనివారం చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ పసుపులేటి దీప, అధికారులు పర్యటించారు. చైర్మన్ గఫార్ మాట్లాడుతూ వార్డుల్లో ప్రధాన నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలకు నివేదికలు తయారు చేయాలన్నారు. నీటి సమస్య శాశ్వత పరిష్కారంకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఏఈ కోటేశ్వరరావును ఆదేశించారు. కమిషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ నీటి సమస్య జఠిలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి నివేది ఇవ్వాలని ఏఈకి ఆదేశించారు. పారిశుధ్య ఫిర్యాదులపై తక్షణం స్పందించాలన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ షరీఫుద్దీన్, సచివాలయ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది బ్రహ్మారెడ్డి, మన్సూర్ పాల్గొన్నారు.

ఘనంగా పాలకమండలి ప్రమాణ స్వీకారం


మంత్రి సురేష్‌తో సంగమేశ్వర దేవస్థానం నూతన పాలక మండలి

పొన్నలూరు: చెన్నిపాడులోని ప్రసిద్ధి సంగమేశ్వర దేవస్థానం పాలక మండలి ప్రమాణస్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. దేవస్థానం నూతన చైర్మన్‌గా వెన్నపూస మాల్యాద్రి రెడ్డి, సభ్యులుగా కలిగిరి నరసింహారావు, కాలే తిరుపతమ్మ, ఎదురు లక్ష్మమ్మ, కలికవాయి వెంకటేశ్వర్లు, తన్నీరు భూదేవి, నాలి సుబ్బమ్మ, అల్లూరి శివనాగరాజుశర్మ ప్రమాణస్వీకారం చేశారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకమండలి సంగమేశ్వరం దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ గుత్తి శారమ్మ, ఈవో సత్యనారాయణ, వెన్నపూస శ్రీనివాసులరెడ్డి, మాల్యాద్రిరెడ్డి, తన్నీరు మాల్యాద్రి పాల్గొన్నారు.

విధుల్లో చేరిన పశుసంవర్ధక సహాయకులు


ఎంపీడీఓ వద్ద విధుల్లో చేరుతున్న సచివాలయ నూతన ఏహెచ్‌ఏలు

పామూరు: మండలంలోని సచివాలయాల్లో ఖాళీగా ఉన్న నాలుగు పశుసంవర్ధక సహాయకులు (ఏహెచ్‌ఏలు) పోస్టులకు సంబంధించి శనివారం నలుగురు ఏహెచ్‌ఏలు విధుల్లో చేరారు. సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులు భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2023లో నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహించి దీనిద్వారా ఎంపికైన వారికి పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈసందర్భంగా పామూరు 1వ సచివాయంకు షేక్.రుబీనా, రావిగుంటపల్లి షేక్.కరిష్మా, బోడవాడ చెరుకూరి సాయి శ్రీవల్లి, బొట్లగూడూరు ఓగూరి విజయదుర్గలు ఎంపికకాగా వారు ఎంపీడీఓ పల్లెల పుట్టారెడ్డిని కలిసి జాయినింగ్ ఆర్డర్ తీసుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజామన్ననలు పొందాలని ఎంపీడీవో సూచించారు.

రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి

టంగుటూరు: సచివాలయంలో అందిస్తున్న సేవల రిజిస్టర్లు సిబ్బంది సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ పాతూరు సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని కొణిజేడు సచివాలయాన్ని సందర్శించి, సచివాలయ సిబ్బందికి, వలంటీర్లకు శనివారం సమావేశం నిర్వహించారు. అనంతరం రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి సలహాలు, సూచనలు జారీ చేశారు.

మోటారు సైకిలిస్ట్‌కు గాయాలు

సింగరాయకొండ (మర్రిపూడి): ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు ఢీ కొన్న ఘటనలో మోటారు సైకిలిస్టుకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం సింగరాయకొండ మండల కేంద్రంలోని ఊళ్లపాలెం కటింగ్ సెంటర్‌లో ఆర్చి వద్ద జరిగింది. పాతసింగరాయకొండ పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన బొడ్డు సుబ్బారావు మోటారుసైకిల్ పై కావలివైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో సుబ్బారావు కాలు విరిగింది. 108లో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై షేక్ మహబూబ్ బేగ్ వివరించారు.

ఇంటర్ పరీక్షకు 586 మంది హాజరు

పామూరు: ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. మొత్తం 631 మంది విద్యార్థులకు గాను 45 మంది విద్యార్థులు గైర్హాజరుకాగా 586 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు సీఎస్‌లు జె.సురేష్‌రెడ్డి, శివశంకర్ తెలిపారు. తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 307 మందికి గాను 281మంది, ఆదిత్య జూనియర్ కళాశాలలో 324 మందికి గాను 305 మంది విద్యార్థులు హాజరయ్యారు. క్షించారు.

సీఎస్‌పురం(పామూరు): ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు స్థానిక కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఈ కేంద్రంలో 78 మంది విద్యార్థులు హాజరు కాగా 8 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సీఎస్ ఇ.నాగభూషణం, డీఓ మురళి తెలిపారు.

ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం

టంగుటూరు: స్థానిక పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్ష రాసేందుకు విద్యార్థులు కొణిజేడు ప్రభుత్వ కళాశాల, బిట్రగుంటలో ఎస్సై నాగేశ్వరరావు, సిబ్బంది విద్యార్థులకు తనిఖీలు నిర్వహించి పరీక్ష కేంద్రంలో అనుమతించారు. మొదటి రోజు తెలుగు పరీక్షలు నిర్వహించగా, 140 మంది విద్యార్థులకు గాను 133 మంది హాజరయ్యారు, ఏడుగురు గైర్హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు తెలిపారు.

ఆరోగ్య వంతులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

జరుగుమల్లి: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ప్రజలను ఆరోగ్య వంతులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జరుగుమల్లి వైద్యాధికారి డాక్టర్ కావ్యశ్రీ తెలిపారు. పాలేటిపాడులో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు.

నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సింగరాయకొండ(కొండపి): సింగరాయకొండ మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 8 గంటలకు ఆర్టీసీ బస్టాండు వద్ద జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో, 10 గంటలకు పార్టీ కార్యాలయంలో జరిగే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈమేరకు పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

అర్థమయ్యే రీతిలో విద్యాబోధన

సీఎస్‌పురం(పామూరు): ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఎంఈఓ జె.ప్రసాదరావు అన్నారు. మండలంలోని కంభంపాడు ఎంపీపీఎస్ పాఠశాలను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి రికార్డుల నిర్వహణపై సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి టీవీ ద్వారా నీతి కథలు, పాఠ్యాంశాల బోధనను పరిశీలించారు. విద్యార్థుల వర్క్‌బుక్స్‌ను కచ్చితంగా పరిశీలిస్తుండాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు ఉన్నారు.

ఘనంగా బైరెడ్డి సిద్దార్థ రెడ్డి జన్మదిన వేడుకలు


గంగపాలెంలోని బైరెడ్డి సిద్దార్థరెడ్డి జన్మదిన కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

మర్రిపూడి: మండలంలోని గంగపాలెంలోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్దార్థ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ శ్రేణులు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి పలువురికి పంచిపెట్టారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు వనిపెంట మల్లికార్జునరెడ్డి, అలికేపల్లి వెంకటరెడ్డి, బూన కాశిరెడ్డి, బోన ముసలారెడ్డి, బోన వెంకటరెడ్డి, ఎస్సీ నాయకులు కొమ్ము యహోను పాల్గొన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి

కనిగిరి రూరల్: పండ్ల తోటల రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులను పొందాలని ఉద్యానశాఖ అధికారి ఎం అంజలీభాయి అన్నారు. మండలంలోని ఎన్ గొల్లపల్లి శనివారం నిమ్మ, మిరప సాగు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి అంజలిభాయి మాట్లాడుతూ పంటల్లో సూక్ష్మ పోషకాల లోపం లేకుండా చూసుకోవాలన్నారు. సూక్ష్మ పోషకాల మిశ్రమం లీటరు నీటికి 2.5 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలిపారు. తెల్లదోమ నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. నిమ్మలో ఆకుముడత, కాయ మంగు పురుగు నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను తెలిపారు. వ్యవసాయ సహాయకురాలు ఎస్‌కే నజ్మా, రైతులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు


విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

కనిగిరి రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామాని మంచి పేరు తేవాలని ఎంఈఓలు యుపీ నారాయణరెడ్డి, జి.సంజీవి అన్నారు. మండలంలోని చింతలపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. హెచ్‌ఎంలు మాధవ శర్మ, రాఘవ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓలు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధన దిశగా ముందడుగు వేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందచేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, కేవీ వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, డీవీ, భాస్కర్, నారాయణ రెడ్డి, రమణయ్య, శ్రీనివాసులు, రత్న కుమారి, వయోల రాణి తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)
సింగరాయకొండ బ్రాంచ్, బస్టాండ్ దగ్గర, ట్రంక్ రోడ్డు, ప్రకాశం జిల్లా. ఆం.ప్ర-523101.
ఫోన్ : 82100 09657. ఇ-మెయిల్ : ubin0805092@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6)ప్రకారం)

ఏరి నుండి — తేది. 26.02.2024

శ్రీ రాజీవ్ చక్రవర్తి, చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్ వరకు
SARFAESI యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద
దిగువ వారికి

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

[illegible]

1) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ గుండవరపు మోహన రావు, తండ్రి. జి. సుబ్బయ్య, [illegible] 2) శ్రీమతి కొత్తూరి మధురవాణి, భర్త. కె. సత్యనారాయణ, [illegible] 3) [illegible]
రిజర్వు ధర : రూ. 11,33,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 20.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 01.02.2024
షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible]
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.11,33,000/-

2) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ కాకు రమేష్ బాబు, [illegible] 2) శ్రీ [illegible] రవి కుమార్, [illegible]
రిజర్వు ధర : రూ. 14,05,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 26.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 12.01.2024
షెడ్యూల్ ఆస్తి వివరములు : ఐటమ్ నెం.1 : [illegible] ఐటమ్ నెం.2 : [illegible] ఐటమ్ నెం.3 : [illegible]
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.14,05,000/-

3) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : [illegible]
రిజర్వు ధర : రూ. 44,60,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 23.07.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023
షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible]
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.44,60,000/-

4) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : [illegible]
రిజర్వు ధర : రూ. 11,05,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 27.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 12.01.2024
షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible]
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.11,05,000/-

5) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీమతి కోమట్ల లక్ష్మి భారతి, [illegible]
రిజర్వు ధర : రూ. 14,92,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 21.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 12.01.2024
షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible]
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.14,92,000/-

6) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ కోమట్ల ప్రతాప్ రెడ్డి, [illegible]
రిజర్వు ధర : రూ. 13,43,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 22.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 12.01.2024
షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible]
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.13,43,000/-

7) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : [illegible]
రిజర్వు ధర : రూ. 13,77,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 30.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 12.01.2024
షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible]
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.13,77,000/-

8) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : [illegible]
రిజర్వు ధర : రూ. 17,58,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 06.07.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023
షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible]
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.17,58,000/-

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్